# ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

## - టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి




కల్వకుర్తి ఏప్రిల్ 3 (వు దయం ప్రతినిధి): నియోజకవర్గ పరిధిలోని తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలో బిలట్టుపల్లి కృష్ణదేవ్ రెడ్డి ఏర్పాటు చేసిన శంకర్ నేత్రాలయ వైద్యులచే ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని గురువారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించి నిర్వాహకులను అభినందించారు ఇలాంటి శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు ఈనెల 10వ తారీఖు బుధవారం వరకు కొనసాగులు ఉన్నాయని పరిసర గ్రామాల ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు కార్యక్రమంలో గట్టుపల్లి కృష్ణారెడ్డి మాత్రు మూర్తి సుధారాణి, లోకనాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ రాజిరెడ్డి, నందిని రెడ్డి, అనురాధ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి శంకర్ నేత్రాలయ రాజు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తిరుపతి గౌడ్, శ్రీరాములు, రఘు, శేఖర్. శ్రీపతి, శ్రీను, కళ్యాణ్ భాస్కర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణానికి 30 వేల 116 రూపాయల విరాళం.

## - ఆలయ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు.



ఖానాపురం ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి): మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన మట్టపల్లి రమాదేవివెంకటేశ్వర్ రావు దంపతులు ఈనెల 6న శివరామ క్షేత్రంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం నిమిత్తం శివరామ క్షేత్రానికి 30 వేల 116 రూపాయలను విరాళంగా ఆలయ కమిటీకి అందజేసినట్లు ఆలయ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ గ్రామస్తులు ప్రజలు భక్తులు దాతలు ముందుకు వచ్చి సీతారాముల కళ్యాణంకు మీవంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు గ్రామస్తులు కోదాటి విద్యాసాగర్ రావు,వెన్ను సమ్మయ్య,నాగినేని వెంకటేశ్వర్లు, పోలే ఐలయ్య, పోతరాజు కరుణాకర్, నడిపెల్లి దినేష్, ఎర్రబెల్లి ఆకాష్ రావు, పోల్సాని సంపత్ రావు, కొనుకటి రంజిత్ రెడ్డి, అడ్డూరి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 03(వుదయం ప్రతినిధి): తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమంలో విశిష్టమైన పాత్ర పోషించారని అన్నారు. రైతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు.దోపిడి వ్యవస్థ, వెట్టి చాకిరి విధానాలకు వ్యతిరేకంగా యువతను కూడగట్టుకుని దొరలు, భూస్వాములపై పోరాటం చేశారని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని ఆయన ఆశయాలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి శైలజ, యాదవ, ఇతర కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



ఏప్రిల్ 3 అశ్వరావుపేట, (వు దయం ప్రతినిధి): ములకలపల్లి మండలం పొగళ్ళపల్లి చౌటిగూడెం గ్రామాలలో పర్యటించిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా స్థానిక రేషన్ షాప్ నందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఉచితంగా సన్నబియ్యం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు అనంతరం పొగళ్ళపల్లి గ్రామశాఖ అధ్యక్షులు అన్నవరపు సతీష్ నాన్న బజారు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు చౌటిగూడెం గ్రామంలో పెనుబల్లి సీతారాముడు గారి కుమారుడు రవి - శిరీష ల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వ పాత్ర నే ఎక్కువ



ఏప్రిల్ 3 (వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి): రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణిలో కేంద్ర ప్రభుత్వ వాటానే పెద్దది అన్నారు బీజేవైఎం అధ్యక్షులు తాళ్ళపల్లి ప్రవీణ్ గౌడ్.దుద్దెడలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రేషన్ షాప్ ల ద్వారా ఒక్కో లబ్ధిదారునికి ఆరు కిలోల చొప్పున అందిస్తున్న సన్నబియ్యం లో ఐదు కిలోలు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇవ్వగా కేవలం ఒక కిలో బియ్యం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ సొమ్మొకడిది సోకొకడిది అన్న చందాన ప్రచారాలు చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ విషయంలో తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వ కృషిని, ప్రజలకు ఇస్తున్నా పథకాలను తప్పుదోవ పట్టించిన వైనం ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చిత్త శుద్ధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీడీవో ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



ఊర్కొండ న్యూస్03 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈ రోజు అందరు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద అర్హులైన యువతీ,యువకులు OBMMS ద్వారా ఆన్లైన్ లో ఈనెల 14 వ తేది వరకు దరఖాస్తులు చేసుకొనుటకు అన్ని గ్రామాల్లో దండోరా వేయించి విస్తృత ప్రచారం చేయుటకు పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగింది. అలాగే ఆన్లైన్ చేసిన వారు ఏరోజుకారోజు దరఖాస్తులను ఎంపీడీఓ కార్యాలయం యందు అందజేయుటకు కూడా తెలియపరచనైనది. ఈ పథకం క్రింద వారు ఎంచుకున్న పథకం ప్రకారం రూ. 50000/- లు, నుండి రూ. 400000/- ల వరకు లబ్ధిపొందవచ్చు. కనుక ఊర్కొండ మండల పరిధిలో గల అన్ని గ్రామాల్లోని నిరుద్యోగ యువత ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకొనుటకు తెలియజేయనైనది.

# పాకాల రైతు మిత్ర పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్షుడిగా గులాం బాబా.





ఖానాపురం ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిది): పాకాల రైతు మిత్ర పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్షుడిగా గులాం బాబాను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. పాకాల రైతు మిత్ర పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్షుడిగా గులాం బాబా, ఉపాధ్యక్షుడు ఎడ్ల బిక్షంరెడ్డి, కోశాధికారి దేవులపల్లి నర్సింహారావు, కార్యవర్గ సభ్యులు ఎడ్ల వాసుదేవారెడ్డి, వల్లెపు శ్రీను, మందలపు శ్రీనివాస్, చూడి మధుసూదన్ రెడ్డి, సిరిపోతుల వీరాస్వామి,దేవినేని శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఎన్నిక అనంతరం సంఘం సభ్యుడు చలిగంటి కొమరయ్య ఇటీవలే గుండెపోటుతో మృతిచెందగా రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తక్కళ్లపెల్లి రమేష్, మల్యాల పోశెట్టి, చూడి లింగారెడ్డి, వీరమల్ల రాములు, మస్తాన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన..

## రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి)



(గద్వాల ఏప్రిల్ 3 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా... గద్వాల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘంలి లికార్యాలయంలో చత్రపతి శివాజీ గారి వర్ధంతి సందర్భంగా చత్రపతిలి లిశివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనలి లినివాళులు అర్పించారు.లిలిరియల్ ఎస్టేట్ ఏజెంట్‌లి లిఅసోసియేషన్ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి). ఈ సందర్భంగా అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. శౌర్యం పరాక్రమం ధర్మ పాలన సూచికమైన మహావీరుడు భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం సభ్యులు ఏజెంట్లు ఎర్రమట్టి వీధి పాలెం నర్సింలు, నాగరాజు,నరేష్, జమ్మన్న, నెంబర్ నరసింహ, చెనుగొనిపల్లి నర్సింలు, బబ్లు, మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరితో విలేకరుల సమావేశం.



ధర్మసాగర్ 2025 గురువారం 03(వుదయం ప్రతినిధి): ఈ రోజు ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ,రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని, మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి లబ్ది చేకూరానుందని తెలిపారు. ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున మొత్తం బియ్యం పంపిణీకి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా 5వేల 500కోట్లు అని తెలిపారు. కానీ బండి సంజయ్ అనే కేంద్ర మంత్రి కిలో 40రూపాయలు అయితే 30రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే 10రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కనీస అవగాహన లేకుండా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా బీజేపీ ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల ప్రేమ ఉంటే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసి వారి చిత్త శుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మంచి పని చేస్తే చేయూత ఇవ్వాలని అంతేకాని విమర్శలు చేయకూడదని హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హెచ్ సీ యు భూములు ప్రభుత్వానివే అని చెప్పిన కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రభుత్వానికి కావు అనడంలో రాజకీయం తప్ప మరొకటి లేదని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడికి వెళ్ళినా అప్పు పుట్టే పరిస్థితి లేదని తెలిపారు. ఆ భూములను అమ్మడం ద్వారా వచ్చే డబ్బు తో పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగించాలని ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. గత 10ఏళ్ల కాలంలో లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందని, కాళేశ్వరం నుండి నీటిని తీసుకోకుండానే అత్యధిక సంఖ్యలో వరి ధాన్యం పడించిన్నట్లు వెల్లడించారు. 5వేల కోట్ల పూర్తి చేసే దేవాదులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత లిస్టులో తీసుకొని పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అదించడమే ఎజెండా పని చేస్తున్నాని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజుల కాలం నాటి పురాతన బక్కమ్మ బావిని పునరుద్దరణ పనులు చేపట్టాలి

## - బిజేపి జిల్లా మాజి అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి



అలంపూర్ ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బిజేపి పార్టి నాయకులు గురువారం అయిజ పట్టణంలో ఉన్న రాజుల కాలం నాటి పురాతన బక్కమ్మ బావిని సందర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బకమ్మ బావి చారిత్రక నేపథ్యం1668 – 1712 మధ్యకాలంలో గద్వాల సంస్థానాన్ని పాలించిన ముఖ్యమైన రాజైన నల్ల సోమనాద్రి (పెద్ద సోమభూపాలుడు) తనను చిన్ననాటి నుంచి పెంచి పోషించిన బక్కమ్మ అనే మహిళ పేరు మీదగా నాటి అయిజ గ్రామంలో ఒక బావిని తవ్వించాడు. నల్ల సోమనాద్రి నిర్మించిన బక్కమ్మ బావిలో ఏడు బావులు ఉన్నాయని ప్రతీతి. అదేవిధంగా నాటి అయిజ గ్రామంలో కోటను నిర్మించి అందులో రామలింగేశ్వర దేవాలయాన్ని కూడా నిర్మించాడు అని సమగ్ర ఆంధ్ర సాహిత్యం రెండవ సంపుటి అనే గ్రంథంలో ఉన్న చారిత్రక ఆధారాలు చెబుతున్నాయని తెలిపారు. నేడు అయిజ పట్టణములో తూముకుంట రోడ్డులో గల బక్కమ్మ బావి పూర్తిగా ముల్ల చెట్లతో పూర్తిగా నిండి ఉంది. బక్కమ్మ బావికి ఉన్నటువంటి రాళ్లు కూడా ధ్వంసం అవుతున్నాయి. అదేవిధంగా బక్కమ్మ బావికి ముందు ఉన్నటువంటి పురాతన దేవాలయానికి చెందిన రాళ్లు వుడిపోయి దేవాలయం కూడా శిథిలావస్థకు చేరుకున్నదని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో పురాతన చారిత్రక నేపథ్యం ఉన్న కోటలను, బావులను, దేవాలయాలను రక్షించాలని, కృష్ణానది మధ్యలో ఉన్న నిజాం కొండ కోట, గద్వాల్ మట్టి కోట, ప్రాగటూర్ మట్టి కోట, అలంపూర్, రాజోలి, గట్టు, చిన్న తాండ్రపాడు, దేవ బండ గ్రామాలలో ఉన్న రాతి బురుజులను, జిల్లాలో రాజుల కాలంలో నిర్మించి ఉన్న పురాతన బావులను పునరుద్ధరించాలని, సంరక్షిచాలని వాటిని పర్యాటక ప్రదేశాలుగా మార్చాలని భారతీయ జనతా పార్టీ విజ్ఞాప్తి చేస్తున్నదని తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి పురాతన, చారిత్రక స్థలాలను కాపాడడం బాధ్యతగా భావించి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కాపాడాలని మనవి చేస్తూ అలాగే బక్కమ్మ బావిని, దేవాలయమును పునరుద్ధరించి సంరక్షించాలని, బక్కమ్మ బావి చుట్టూ పార్క్ నిర్మించాలని భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్ సేన్ రావు, మండలం బీజేపీ అధ్యక్షులు శశి కుమార్, అబ్దుల్లా ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరయ్య ఆచారి, పులికల్ రాజశేఖర్, రామకృష్ణ, వీరేష్, టి.నర్సింహా, బి .వీరేష్, మహేష్, భీముడు, భాస్కర్, అంజి, కే.భీమన్న, గడిగే రాజశేఖర్, నేష రఘు, వీరేష్ ఆచారి, రామ ఆచారి తదితరులు పాల్గోన్నారు.

# రంగాపురంలో సన్న బియ్యం పంపిణీ.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.



ఖానాపురం ఏప్రిల్ 3 వుదయం ప్రతినిధి. మండలంలోని రంగాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు అందజేస్తున్న సన్నబియాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు లబ్ధిదారులకు సన్న బియ్యమును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్ కుమార్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిండి కుమార్, కార్యదర్శి ఎస్.కె అభేదబేగం పార్టీ నాయకులు రేషన్ లబ్ధిదారు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే శిక్షణ అవసరం

హుజూర్‌నగర్, ఏప్రిల్ 3(ఎ.ఎం.ఎస్): పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే ప్రత్యేక శిక్షణ అవసరమని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. గురువారం హుజూర్ నగర్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఇటీవల నిర్వహించిన ఐఎస్టీఎస్ ఓ పరీక్షలో రెండో లెవెల్ లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, ప్రియాంక, శ్రీనివాసరెడ్డి, నాగకన్య, సాయి కృష్ణ, రామకృష్ణారెడ్డి, మాలకొండయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.

# హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్...

: డాక్టర్ దాసి నాగరాజు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3,(వుదయం ప్రతినిధి ),ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప పోరాట పటిమ గల వీరుడని బీజేపీ ఎస్సీ మోర్చరాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకుని నిజాంపేట్‌లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివాజీ చిత్రపటానికి దాసి నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడని, ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ సామ్రాజ్య దివాస్‌గా జరుపుకుంటారన్నారు. శివాజీ పూణే జిల్లా జున్నార్ పట్టణంలోని శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి దంపతులకు జన్మించాడని, వీరు మహారాష్ట్రలోని వ్యవసాయం చేసుకునే భోస్లే కులానికి చెందినవారని తెలిపారు. షాహాజీ పూణేలో జాగీరు వ్యవహారాలను తన భార్యకు అప్పగించి యువకుడైన శివాజీకి రాజనీతి వ్యవహారాలు నేర్పడానికి కొందరు ముఖ్య అనుచరులతో కలసి ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి తాను బెంగుళూరు జాగీరుకు వెళ్ళాడని, శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన, ప్రజలపైన ప్రేమ కలిగేటట్లు విద్యాబుద్ధులు నేర్పించిందని, చిన్నప్పటినుండి భారత, రామాయణం, బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింపజేసిందన్నారు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లివద్దనే శివాజీ నేర్చుకున్నాడని, తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలోనే శివాజీ యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడని వివరించారు. సకల విద్యలు తెలుసుకున్న శివాజీ మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలు మొదలు పెట్టాడని, 17 ఏళ్ళ వయసులో శివాజీ మొట్టమొదటి యుద్ధం చేసి బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడని, మరో మూడేళ్ళలో కొండన, రాజ్‌ఘడ్ కోటలను సొంతం చేసుకొని పూణే ప్రాంతాన్నంతా తన స్వాధీనంలోకి తెచ్చుకున్నాడని తెలిపారు. శివాజీ తమ కోటలను సొంత చేసుకోవడం చూసి ఆదిల్షా మోసపూరితంగా శివాజీ తండ్రి అయిన షాహాజీని బందీ చేసి తర్వాత శివాజీని బెంగుళూరులో ఉన్న శివాజీ అన్న అయిన శంభాజీని పట్టుకోవడానికి రెండు సైన్యాలను పంపగా అన్నదమ్ములిరువురు ఆ సైన్యాలను ఓడించి తమ తండ్రిని బంధ విముక్తుడిని చేసారు. ఇది సహించలేని బిజాపూర్ సుల్తాన్ అరబ్, పర్షియా, ఆఫ్ఘన్ నుండి మెరికల్లాంటి 10,000 మంది కిరాయి సైనికులను శివాజీని అంతమొందించడానికి పంపగా శివాజీ తన వద్దనున్న 5,000 మరాఠా యోధులతో కలసి కొల్హాపూర్ వద్ద ఎదుర్కొన్నాడని తెలిపారు. 'హర హర మహాదేవ' అంటూ శివాజీ యుద్ధ రంగంలో విజృభించి శతృవులను ఊచకోత కోశాడని, ఈ విజయంతో కేవలం సుల్తానులే కాక మొఘల్ చక్రవర్తి అయిన ఔరంగజేబుకు సైతం శివాజీ అంటే భయం పుట్టిందన్నారు. శివాజీ నుండి ఎప్పటికయినా తనకు ముప్పు తప్పదని ఔరంగజేబు భావించి సన్నాహాలు మొదలు పెట్టాడని, తన మేన మామ షాయైస్త ఖాన్ ను శివాజీ పై యుద్ధానికి పంపాడు. జూన్ 6, 1674న రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి ' అని బిరుదును ప్రదానం చేశారని తెలిపారు. 27 ఏళ్ళ పాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి శివాజీ మూడు వారాలు తీవ్రజ్వరంతో బాధపడి ఏప్రిల్ 3, 1680న రాయఘడ్ కోటలో మరణించారు. యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడని, ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడని, సుదీర్ఘ యుద్ధ కాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదన్నారు. శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి, అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడని, ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విధంగా గౌరవించబడ్డారు. నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయి. తాను మరణించే నాటికి శత్రువులందరూ వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడు శివాజీ. నాసిక్ నుండి మద్రాసు దగ్గర ఉన్న జింగీ వరకు 1200 కిలోమీటర్ల మధ్య 300 కోటలు నిర్మించబడ్డాయి. శివాజీ భవానిదేవి భక్తుడు. శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడు. కేవలం గుళ్ళు మాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడొంతులు ముస్లిములు. ఎందరో ముస్లిములు ఉన్నత పదవులు నిర్వహించారని దాసి నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అతీనా అకాడమీ స్కూల్ ను ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్.



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి సాయిబాబా కాలనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ అతీనా అకాడమీ స్కూల్ ను ప్రారంభించారు..

అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను విక్షించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే భద్రపరిచి ఉంటుందని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. శ్రీ అతీనా అకాడమీ స్కూల్ వ్యవస్థాపకులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ కత్తి శ్రీకాంత్, నాగరాజు, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాముగౌడ్, కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి, బైరి శివకుమార్ గౌడ్, మల్లేష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, శేషాద్రి యాదగిరి, సాయి యాదవ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో పాలెం అటానమస్ డిగ్రీ కళాశాలలో జాతీయ సెమినార్

సెమినార్ బ్రోచర్ విడుదల



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 03(వుదయం ప్రతినిధి)జిల్లాలోనిజిబిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల (ఎ)లో ఈనెల 22న ఒక్క రోజు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు తెలిపారు. సెమినార్ కు సంబంధించిన బ్రోచర్ ను కళాశాలలో తమ అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ సెమినార్ ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిధులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెమినార్ శాస్త్రీయ విభాగంలో లెక్కింపునకు సంబంధించిన గణిత, భౌతిక, రసాయన మరియు విజ్ఞాన శాస్త్రాల అంతర్లీన ఛేదనము లకు సంబంధించినదని తెలిపారు. ఈ విభాగాల్లో పరిజ్ఞానం కలిగిన ఏ అధ్యాపకులు అయినా ఈ నెల 14 వరకు తమ యొక్క అబ్ స్ట్రాక్ ల న ు svgascaseminar@gmail.com ఈ మేయిల్ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు. పూర్తి వివరాలకు 9866266010 కు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్గాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, డాక్టర్ రాధాకుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రవికుమార్, ప్రకాష్ బాబు, యాదగిరి, రమేష్, మనోజ్ కుమార్, ప్రవళిత, రమ్య, అధ్యాపకేతర బృందం సీనియర్ అసిస్టెంట్ కవిత, అక్బర్, బాలస్వామి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విశ్వవిద్యాలయం నందు జీవవైవిద్యాన్ని కాపాడాలి

## ప్రజా గాయని విమలక్క



హైదరాబాద్ ఏప్రిల్ 3 ( వుదయం ప్రతినిధి ): కేంద్రీయ విశ్వవిద్యాలయం నందు జీవవైవిద్యాన్ని కాపాడాలని ప్రముఖ ప్రజా గాయని పర్యావరణ పరిరక్షణ సంస్థ కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ విమలక్క పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ సంస్థ అరుణోదయ సాంస్కృతిక సమైక్య పీడీఎస్ విజృంభణ సంస్థల ఆధ్వర్యంలో

హైదరాబాద్ నగరంలోని హైదర్గూడా లో ఉన్న ఎన్ ఎస్ ఎస్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ నాయకురాలు ప్రముఖ ప్రజా గాయని పర్యావరణ పరిరక్షణ సంస్థ కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ విమలక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మీద జరిపిన దమనకాండను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే పునః సమీక్షించుకొని అనేక రకాల జీవవైవిద్యాలకు జీవులకు ఆవాసంగా ఉన్న 400 ఎకరాల భూమిని వారసత్వ సంపదను ప్రభుత్వం కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. రాజకీయాలకు పోకుండా పంతాలకు పోకుండా విద్యార్థుల మీద జరిగిన దమన కాండను ప్రభుత్వం వెంటనే ఆలోచించాలన్నారు. హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ పోరాటం నేడు అంతర్జాతీయ స్థాయిలో అనేక సమస్యలు అనేక మంది ఈరోజు విద్యార్థి లోకానికి మూగజీవులకు బాసటగా నిలిచాయన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమైక్య సహజ వనరుల సంరక్షణ కోసం జీవజాతి సంరక్షణ కోసం ఎన్నో పాటలు ఎన్నో ఉద్యమాలు నిర్వహించడం జరిగింది. ఈరోజు విద్యార్థులు చేస్తున్న పోరాటం కూడా న్యాయబద్ధమైనది విద్యార్థి పోరాటానికి అందరం బాసటగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ డాక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దమనకాండను , విద్యార్థులపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ప్రభుత్వం పంతాలకు పోకుండా విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని మానవీయ కోణంలో పర్యావరణ పరిరక్షణ కోణంలో అర్థం చేసుకొని అనేక రకాల జంతువులు అర్ధనాదాలతో అర్ధరాత్రి రోడ్ల మీదికి వచ్చి ఏడుస్తూ దిక్కుతోచని స్థితిలో జాతీయ పక్షి రాష్ట్ర జంతువు ఎంతో దయనీయమైన స్థితిలో అర్ధనాదాలు చేస్తున్న ఘటన విచారకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరోజు ప్రకృతికి పర్యావరణం నాకు అనుకూలంగా ఉందని మాట్లాడే వ్యక్తి ఈరోజు పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ జీవజాతిని జీవవైవిద్యాన్ని హత్య చేసిన వ్యక్తిగా నిలవడం అనేది అత్యంత బాధాకరం అని అన్నారు. వెంటనే విశ్వవిద్యాలయంలో సాధారణ పరిస్థితి నెలకొల్పి అరెస్టు చేసిన విద్యార్థుల భేషరత్తుగా విడుదల చేసి విద్యార్థుల మీద పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకొని అఖిలపక్షం మీటింగ్ ఏర్పాటు చేసి యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ నియమించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీదనే ఉదన్నారు.

కేవలం మాటలకే కాకుండా చేతులు కూడా పర్యావరణాన్ని కాపాడే ప్రభుత్వంగా పర్యావరణాన్ని ప్రేమించే ప్రభుత్వంగా ఉండవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. అందుకు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలందరూ కూడా వ్యక్తిగత స్వార్ధ రాజకీయాలు పక్కనపెట్టి పర్యావరణ పరిరక్షణ మనందరి సంరక్షణగా భావించాలన్నారు. ఈ పోరాటంలో మీడియా కూడా కీలకమైన పాత్ర పోషించాలి.

ఈ పోరాటం అంతిమ విజయం సాధించే వరకు అందరం ఉమ్మడి వేదిక మీదకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లూరు శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా హైదరాబాద్ నగరానికి ఆక్సిజన్ అందిస్తున్న అటవీ సంపద జంతు సంపద వారసత్వ సంపద పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉంది . కేవలం ప్రభుత్వం ప్రకటనలు మాత్రమే చేస్తూ తప్ప చేతలలో ఎక్కడ కూడా పర్యావరణ కాపాడట్లేదు ఇప్పటికే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఓ యుద్ధ భూమిగా మార్చింది ప్రభుత్వం రాత్రికి రాత్రి జెసిబిలను ఏర్పాటుచేసి విద్యార్థులను లాటి దెబ్బలతో కొట్టి మానవత్వం లేకుండా క్రూరంగా ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి పర్యావరణ ఉద్యమం అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు చేస్తున్న అన్ని పోరాటాలకు ప్రతి ఒక్కరం బాసటగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దయానంద రావు మాట్లాడుతూ ఉన్నది ప్రకృతి సంపదన కాపాడ్డానికి భవిష్యత్తు తరాలకి మన ఇవ్వగలిగిన ఒకే ఒక్క ఆస్తి పర్యావరణ పరిరక్షణ ఇప్పటికే హైదరాబాద్ మహానగరం మొత్తం కాంక్రీట్ జంగిల్ గా మారిపోయింది. ఒకప్పుడు హైదరాబాద్ అంటే సరస్సుల నగరం ఉద్యానవనాల నగరంగా పేరు ఉండేది నేడు హైదరాబాద్ అంటే కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది దేశంలోనే అత్యధిక కాలుష్యభరితమైన నగరాలలో రోజురోజుకు హైదరాబాద్ మొదటి స్థానానికి చేరబోతుంది. ఇటువంటి పరిస్థితులలో దాదాపుగా 40 50 సంవత్సరాల వయసున్న మొక్కలని జెసిబి లతో కొట్టేయడం నాశనం చేయడం అంటే పర్యావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హత్య లాగా భావించాలన్నారు. ఇందుకోసం ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న విద్యార్థుల ఒక పోరాటం కేవలం వాళ్ల స్వార్థం కోసం వాళ్ళ స్వలాభం కోసం కాదు. ఈపోరాటంలో న్యాయం ఉంది ధర్మం ఉంది. సత్యం ఉంది. భవిష్యత్తు తరాలకి కావలసిన ఆక్సిజన్ కోసం చేస్తున్న ఈ పోరాటాన్ని ప్రతి ఒక్కరు ముందుండి నడిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. లేనియెడల ప్రభుత్వానికి తీవ్ర ప్రతిఘటన తప్పదని సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పిడీఎస్ యూ విజృంభన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అల్లూరి విజయ్ మాట్లాడుతూ విద్యార్థిలోకం ఏ స్వార్ధం లేకుండా చేస్తున్న పోరాటం మీద ప్రభుత్వం అత్యంత దారుణంగా లాఠీలు ఝులిపిస్తూ ఆడపిల్లలను కూడా చూడకుండా మానవత్వాన్ని మరచి పోలీసుల బలగాన్ని ప్రయోగించి అర్ధరాత్రి అని చూడకుండా విశ్వవిద్యాలయాన్ని మారణకాండగామార్చారని విమర్శించారు. విద్యార్థుల లోకానికి విప్లవ జేజేలు తెలుపుతూ ప్రభుత్వం మెడలు వంచుదాం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం పోరాటం జాతి అంతర్జాతీయ స్థాయి విద్యార్థులు పోరాటంగా తీర్చిదిద్దుదాం. విద్యార్థులు తలుచుకుంటేనే తెలంగాణ వచ్చింది. విద్యార్థుల త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్ర ఈరోజు నిర్మాణం జరుగుతుంది. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంతాలకు పోకుండా వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని పిలుపునిచ్చారు.

# వైభవంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లో శ్రీ వెంకట శివ రామాలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఆలయ ధర్మకర్త,17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో వైభవంగా గణపతి పూజలతో ప్రారంభించారు. ఈ వేడుకలు 3/04/2025 నుండి 5/04/2025 వరకు వార్షికోత్సవ పూజలు జరుగుతాయని, ఆదివారం 06/04/2025 రోజున అంగరంగ వైభవంగా శ్రీ రామ నవమి వేడుకలు నిర్వహిస్తామని వార్షికోత్సవ వేడుకలో శ్రీ సీత రాముల వారి కల్యాణ మహోత్సవంలో కార్పొరేషన్ ప్రజలు పాల్గొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్త ఆగం రాజు ముదిరాజ్ తెలిపారు.

# విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి...



హైదరాబాద్ ఏప్రిల్03(వుదయం ప్రతినిధి): విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఏ రంగంలోనైన విజయాలు తథ్యమని మాజీ ఎంపీటీసీ బొంగు శ్రీశైలంయాదవ్ అన్నారు.ఇటీవల విడుదలైన గ్రూప్–2 ఫలితాల్లో యాదాద్రి జిల్లా, గుండాల మండలం, ఆనంతారం గ్రామానికి చెందిన గుర్రం మోహన్రెడ్డి,స్వరాజ్యం దంపతుల కుమారుడు గుర్రం సాయికృష్ణరెడ్డి 11 ర్యాంక్ సాధించిన శుభ సందర్భంగా ఆనంతారం గ్రామంలో వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ మాజీ ఇంజనీర్ దామోదర్రెడ్డి ఆధ్వర్యంలో గుర్రం సాయికృష్ణరెడ్డికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొంగు శ్రీశైలంయాదవ్ మాడ్లాడుతూ విద్యార్థులు కొత్త ఆలోచనలతో దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులై సమాజ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత మార్కెట్లో విద్యార్థులకు విద్యా అవకాశాలు మెండుగా ఉన్నాయని, బలహీనతలను దూరం చేసి మెదడుకు పదును పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనంతారం మాజీ సర్పంచ్లు డెన్నీస్లెడ్డి, రాజారత్నం, ప్రముఖ వ్యాపారవేత్త ఎడ్ల దిలీప్రెడ్డి, బొట్ల లక్ష్మీనర్సయ్య, వీరస్వామి, నవీన్గుప్త, కాలం రాజిరెడ్డి, గొడిశాల వెంకటేశ్తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ఏప్రిల్ 3 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి, మల్దకల్ మండలం పరిధిలోని వివిధ గ్రామానికి సంబంధించిన కళ్యాణి లక్ష్మి లను ఆడపడుచులకు చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేయడం జరిగినది.మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, నాయకులు ఉరుకుందు, భాస్కర్ రెడ్డి, నవీన్ రెడ్డి, చంద్రశేఖర్, నారాయణ, యుగంధర్ గౌడ్, టిచర్ గోవిందు, మల్లేష్ గౌడ్, నర్సింహులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చురుకైన జిత్తులమారి జంతువులు ఎలుకలు

మానవుడి జన్యు డిఎన్ఏతో దాదాపు 99 శాతం పోలి ఉన్న చురుకైన జంతువు ఎలుక. ప్లేగ్ లాంటి భయానక వ్యాధుల వ్యాప్తికి కారణమైన ఎలుకలు, పర్యావరణ హితవరులుగా ప్రధాన భూమికను నిర్వహిస్తున్నప్పటికీ మన నిత్యజీవితంలో ద్వేషాన్ని మాత్రమే చవి చూస్తున్నాయి. ఇంట్లోని కన్నాల్లో లేదా పై కప్పులు లేదా స్టోర్ రూమ్‌లను తమ ఆవాసాలుగా చేసుకొని దొంగ చాటున ఆహార పదార్థాలను/ధాన్యాలను తినడం, పలు వస్తువులను కొరికి రంధ్రాలు చేయడంతో కుటుంబ సభ్యుల కోపానికి కారణం కావడం, రొటెంటిసైడ్ మందు పెట్టి చంపే వరకు వెళ్లడం జరుగుతోంది. వినాయకుడి వాహనంగా పూజలు అందుకుంటున్నప్పటికీ ఎలుకలు అంటే మనుషులు తమ ఆవేశాన్ని, ప్రతాపాన్ని వాటి పై చూపుతారు. ప్రత్యేక లక్షణాలు కలిగిన ఎలుకలు చాలా చురుకుగా కదులుతూ విలక్షణ గుణాలను ప్రదర్శిస్తాయి. పలు విధాలుగా మానవాళి సంక్షేమానికి కారణం అవుతున్న ఎలుకలను సాదు జంతువులుగా కూడా పెంచుకోవడం కొన్ని కుటుంబాల్లో జరుగుతుంది. ప్రత్యేక ప్రయోజనాలు కలిగిన ఎలుకల జాతి పట్ల ప్రేమ, సంరక్షణ, శ్రద్ధ లాంటివి చూపడం మన కర్తవ్యం అని తెలుసుకోవాలి.

ప్రపంచ ఎలుకల చరిత్ర:

పెద్ద తోకతో మధ్యస్థ ఆకారం కలిగిన ఎలుకలు జంతుశాస్త్ర పరంగా "మురాయిడే" అనే జాతికి చెందినవిగా వర్గీకరించబడింది. అద్భుత అలవాట్లు, చలాకీతనం కలిగిన ఎలుకలు 2 లక్షల ఏండ్ల క్రితంతో మొదలై డైనోసార్ల యుగం దాచుతూ నేటి వరకు మానవ ఆవాసాల్లో ఒక కుటుంబ సభ్యుడి వలె బతుకుతూ ఉన్నాయి.

ప్రపంచ ఎలుకల దినం:

అన్ని రకాలైన జంతువులు, వృక్ష జాతుల వలె ఎలుకలు కూడా పలు ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ ఎలుకల జాతి చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని ఎలుకలను కూడా సాదు కావడానికి ప్రయత్నాలు చేసే కుటుంబాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా పలు ప్రయోజనాలు ఉన్న ఎలుకలను కాపాడుకోవడం, వాటికి తగు ఆహారం అందించడం లాంటి చర్యలను తీసుకోవలసిన అవసరాన్ని అవగాహన పర్చడానికి ప్రతి ఏట 04 ఏప్రిల్‌న "ప్రపంచ ఎలుకల దినం లేదా వరల్డ్ ర్యాట్ డే" పాటించుట 2002 నుంచి ఆనవాయితీగా మారింది.

ఎలుకల వల్ల వ్యాపించే వ్యాధులు:

ఆసియా ప్రాంతాల్లో కనిపించినా ఎలుకలు కాల క్రమంలో మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ప్రాంతాలకు వ్యాపించాయి. మానవ పరిణామ క్రమానికి సాక్షులుగా నిలబడిన ఎలుకల వల్ల మానవాళికి ప్లేగ్, హంటావైరస్ పల్మోనరీ సిండ్రోమ్, హెప్టోస్పైరోసిస్, ర్యాట్–బైట్ ఫివర్, సాల్మనెల్లోసిస్, టైఫస్, ఎరినావారస్, తులరేమియా, లింఫోసైటిక్ క్లోరియోమెనింజైటిస్, లెస్సా ఫివర్ లాంటి వ్యాధులు వ్యాపిస్తాయి.

ఎలుకల ప్రధాన ప్రయోజనాలు:

మానవాళికి ఎలాంటి హానిని తలపెట్టని ఎలుకలు మనిషి కోపాన్ని మాత్రమే చూస్తూ వస్తున్న జంతువులు. సాదు ఎలుకల వల్ల ఎలాంటి హాని ఉండదు. వాచిని జాగ్రత్తగా పెంచుకునా వారికి ఎలాంటి వ్యాధులు వ్యాపించవు. పర్యావరణ, జీవ వైవిధ్యాలను కాపాడడంలో ఎలుకలు తమ బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. క్రిమి కీటకాలు జనాభా నియంత్రించడం, ఇతర జంతువులకు ఆహారంగా ఉపయోగపడడం, ఆహార చక్రం అదుప చేయడం, విత్తనాలను వ్యాప్తి చేయడం, జీవ వైవిధ్యాలను పెంచి పోషించడం, మానవ సంబంధ ఔషధాల పని తీరును నిర్ధారించడానికి ఎలుకలపై ప్రయోగించే పరిశోధనలకు ఉపకరించడం, జీవ వ్యవస్థలపై ఔషధాల ప్రభావాలను తెలుసుకోవడం, జన్యుపరమైన/న్యూరోబయాలజీ సంబంధ పరిశోధనలకు వాడడం లాంటి పలు ప్రయోజనాలు ఉన్నాయి.

కొంత అసౌకర్యాన్ని కల్పిస్తున్నప్పటికీ ఎలుకల జాతికి ఆహారాన్ని అందిస్తూ కాపాడుకోవడం మన సనీస అవసరం అని తెలుసుకుందాం. జిత్తులమారి ఎలుకలను సాదు జంతువులుగా పెంచుకుందాం.